ఎన్నకథ

రచన
శ్రీ దుగ్గిరాల సోమేశ్వరరావు

[illegible] పెంపు మీద వెళ్లిన గిరి, ఆ వేళ [illegible] ముందుగానే ఆఫీసుకువచ్చి ఫైలు పనిలో పోయాడు. ప్రక్క నుంచున్న వ్యక్తి వచ్చి [illegible]పయింది అతను పట్టించుకున్నట్టే లేదు.

[illegible]... ర్..." అస్పష్టంగా వినబడ్డ లూ[illegible] అచ్చటి ప్రశాంతతకి భ్రేకు వేసినట్టయి[illegible] కళ్లాన్ని అపకుండానే కొంచెం తలెత్తి [illegible]కు చూశాడు. గిరి. ముహూర్త కాలం [illegible] కళ్ళను నమ్మలేకపోయాడు. రాశీ కలం[illegible]కరగా ఒక గీతగీసి ఆగిపోయింది. పూర్వ [illegible]స్మృతులు అప శృతుల్లో గజి బిజిగా అతని హృదయాన్ని వ్రుందించాయి. శుష్క వదనంలోంచి ఆమె చూపులు దేనికో అవకాశ మిస్తున్నట్టున్నాయి.

అరనిమిషంగా ఆమె నలాగే చూస్తూ ఉండిపోయాడు.

తీర్చి దిద్దినట్టు పుష్టిగా చూడ ముచ్చటగా [illegible]ండే ఆమె సౌష్టవం చిక్కి శల్యంలా గుంది. [illegible]త తమలపాకుల్లా నున్నగా నిగనిగ లాడే చెక్కిళ్లు [illegible]డిపోయాయి. కళ్లు బాగా లోపలికి పోయి, గుం[illegible]టలు పడి, కింది రెప్పలకింద నల్లని మచ్చలు ఏర్పడ్డాయి సౌందర్య ఛాయలు అజ్ఞాతంగా ఆమె కళ్లల్లోనికి గోచరిస్తున్నాయి. చూడటానికి అసహ్యంగా లేకపోయినా ఆమె అంత ఆకర్షణీయంగామాత్రం లేదు.... ఒక నాడు ఆమె దేవలోకం నుంచి దిగి వచ్చిన అప్సరస. ఈనాడు...? ఆ రూపు రేఖలు నన్నగిల్లాయి. దీని కంతకీ ఎవరు కారకులు...? సమాధానం కోసం ఎక్కువ సేపు ఎదురు చూడలేదు గిరి.

"ఉమా!" అన్నాడు అనురాగం, బాధ మిళితమై ప్రతిధ్వనించాయి ఆ స్వరంలో.

చెమ్మ గిలిన ఉమ నయనాలు ఆనందంతో మెరిశాయి. పెదవులు కదిలాయి. కాని ఆమె మాటలు గిరిని చేరలేదు. చేరినా, అతి ప్రయత్నం మీద అన్నడే పేరుకుంటున్న అతని హృదయంలో కొరలేక పోయేవి.

షాక్ తగిలినట్టు వెంటనే మొహం ప్రక్కకు [illegible]న్నకొని— "ఎందుకొచ్చావ్?" అన్నాడు. తెచ్చి పెట్టుకున్న కటువు స్పష్టమవుతోంది మాటల్లో.

అంతలోనే అతనిలో కలిగిన చైతన్యానికి ఆమె వందం పీర్లెపోయింది. ఏ మనాలో తెలియలేదు. [illegible]గలో చేతిలోని జాయినింగ్ రిపోర్టు టేబిల్ [illegible]ద ఉంచింది.

దాన్ని చూస్తూనే ఆశ్చర్యంగా అన్నాడు గిరి. "ఉద్యోగమా?"

ఉమ ఏమీ మాట్లాడలేదు. అతనిని ఆపాద మస్తకం అవలోకిస్తూ ఏవో తలపుల్లోఆ లాగే నిలబడిపోయింది.

"ఎందుకు?" తనకు తెలియకుండానే వేశాడు ఈ ప్రశ్న.

"అబ్బిగాడి కోసం" రుద్ధ కంఠంతో సమాధాన మిచ్చింది ఉమ.

ముల్లు గుచ్చుకున్నట్లయింది గిరికి. "అబ్బిగాడు... అబ్బిగాడు" అతని హృదయాంతరాల్లో [illegible] ఆ ఘాట పదే పదే మారు మ్రోగింది. [illegible] చెప్పలేని ఆందోళన చెలరేగింది.

"ఏమందోయ్ హెడ్ గుమాస్తాగారూ, ఎప్పుడు రాక? ఏమిటి వింతలు విశేషాలు?" ఎదురుగా వున్న గుమ్మంలో కాలు పెడుతూనే ప్రశ్నించాడు గుమాస్తా గురునాథం.

"రాత్రే వచ్చాంలోయ్" ముక్త సరిగా జవాబిచ్చాడు గిరి రాని నవ్వుని పెదవుల మీదికి తెచ్చుకుంటూ.

"మీరేనా కొత్తగా ఎపాయింటయింది?" ఏంతో ఎరుగున్నవాడిలా వలకరించాడు గురునాథం, గిరికి ప్రక్కగా కొంచెందూరంగా నిలబడ్డ ఉమని.

వంచిన తల ఎత్తి జవాబీయలేదు సరికదా, అవునన్నట్టు కనీసం ఆమె తలయినా ఊప లేదు. అనుకోని ఆశాభంగం గురునాథానికి చీమ కుట్టినట్టయింది. కింది పెదవి ఎరిచి, కనుబొమ లెగరేసి, భుజాలు పైకి లేపి, అర చేతుల్ని ముందునుంచి వెనక్కి తిప్పుతూ తన సీటులోకి పోయి కూర్చున్నాడు.

"కొంచెంసేపలా కూర్చోండి. ఇంతలోనే ఆఫీసరు వస్తారు" అన్నాడు గిరి ఉమ నుద్దేశించి.

ఆ సంబోధన ఆమెకు చాలా కొత్తగా ఉంది. గోళ్లు గిల్లుకుంటూ బయటి వరండాలోకి వెళ్లి ఒక బల్లమీద కూర్చుంది.

"ఛాన్సు కొట్టాలోయ్, గురూ!" అన్నాడు గురునాథం నెమ్మదిగా. ఆరు నెలల క్రితం వరకూ కోక్లర్కుగా పనిచేయటంచేత గిరి దగ్గర గురునాథానికి చనువు చెక్కువ.

ఈ మాట వినపడ్డా వినపడనట్టు వూరుకున్నాడు గిరి. ఉమ యిచ్చిన జాయినింగ్ రిపోర్టుని ఫైలులో వేసి, నోట్ రాసి, ఫైలుని కుడి వైపు నున్న ట్రేలో పడేశాడు.....

ఆఫీసరు దగ్గర నుంచి వచ్చిన ఫైలుని చూస్తూనే ఎన్నో అనుభూతుల్ని పొందాడు గిరి — ఆమె యిక్కడుంచి తన బ్రాంచీలోనే పని చేస్తుంది తన కళ్ల యెదుట ప్రతి రోజూ — ఉదయంపదిన్నర మొదలు సాయంత్రం అయిదున్నరవరకూ, అను క్షణమూ — తను హెడ్ క్లర్కు ఆమె తనకింద క్లర్కు.

"సార్, దొరగారు రమ్మన్నారు." వ్యూను వచ్చి పిలిచాడు.

ఈ మాటకి గిరి పరధ్యాన్నంలోంచి బయట పడి — "నన్నా!" అన్నాడు.

"అవును సార్."

చూసే ఫైలుని మూసేసి, దాని మీద పేపర్ వైట్ వుంచి, చిరాగ్గా కుర్చీని వెనక్కు తోసి ఆఫీసరు దగ్గరికి వెళ్లాడు గిరి. వెడుతూ అనుకొన్నాడు "నా బ్రాంచిలో స్టాఫ్ నరిపో తుంది. బిల్డింగ్సు బ్రాంచిలో ఒక క్లర్కు కావాలట. ఆమె నా బ్రాంచీలో వెయ్యండి" అని చెబుదామని.

"చూడు గిరీ, ఆ అమ్మాయికి కొత్త. ఇది వరకెక్కడా పనిచేయలేదట. ఆమెకు కొలయినింగ్ సరిగా యియ్యాలి. అందుకే నీ బ్రాంచిలో వేశాను. జాగ్రత్తగా పనిచేయించుకో. ఆ..." అన్నాడు ఆఫీసరు. గిరి బ్రాంచిలో వర్కు అవుట్ టర్నుబాగా వుంటుందని ఆతనంటే ప్రత్యేకాభిమానం ఆఫీసరుకి.

గిరి హృదయ తంత్రులు చిక్కులు పడిపోయాయి. ఏమనాలో తెలియక తికమక పడ్డాడు. చెబుదామనుకొన్నది కాస్తా జ్ఞప్తికి రాలేదు. వచ్చి వుండినా పెదవులు దాటి బయట పడివుండేది కాదు. "సరే" అన్నట్టు తలాడించి ఇవతలికి వచ్చేశాడు గిరి.తన కుర్చీని చేరుకునే లోపల ఎన్నో ఏవేవో ప్రశ్నలు అతన్ని ఎదుర్కొన్నాయి.... పూర్వ వృత్తాంతాన్నంతా ఉమ ఆఫీసరుతో చెప్పేసిందా? తన జీవితాన్ని అల్లరి చేయటానికే ఆమె ఈ ఎత్తు మీద ఇక్కడికి వచ్చిందా? ...ఒక దానికీ అతనికి సమాధానం దొరక లేదు. కుర్చీలో కూర్చుంటూ విసుగ్గా అన్నాడు — "నరసింహులూ! కాంటీన్‌కి వెళ్లి ఒక కప్పు కాఫీ తీసుకురా.

"ఎందులకింత చిరాకుపాటు గురువరా?" అన్నాడు గురునాథం హాస్య ధోరణిలో.

"అబ్బా! ఆగవోయ్. పని వున్నప్పుడూ లేనప్పుడూ ఒకే ధోరణా?" ఆ వైపు చూడకుండానే అన్నాడు గిరి.

తక్కిన క్లర్కులంతా విన్నగా నవ్వుకొన్నారు. వ్యూను నరసింహులు కాఫీ తెచ్చి టేబిల్ మీద పెట్టాడు. కాఫీ తాగుతూ అనుకొన్నాడు గిరి—" ఒక ఆడది ఉద్యోగంలో చేరుతోంటే నాకెందుకో ఆందోళన., ఖంగారూను...," తన మానసిక దౌర్బల్యానికి చిరాకులోనే సిగ్గు పడ్డాడు.

తరువాత ఉమని లోపలికి పిలిచి చెయ్యవలసిన పనిని గూర్చి క్లుప్తంగా చెప్పాడు. ఆమె మౌనంగా, అతన్ని చూస్తూనే అన్నీ వింది. అతను మాత్రం అంతసేపూ ఆమె వైపు చూడ లేదు.

ఉమ సీటు గిరి టేబిల్‌కి ఎదురుగా ఒక గజం దూరంలో ఉంది. ఆ రోజు మొత్తం మీద నాలుగయిదుసార్లు గిరి ఉమ మొహంలోకి చూసి వుంటాడు. ఆ విషయంలో అతన్ని తీసిపోలేదు ఉమ.

ఆఫీసు అయిదున్నరవరకే అయినప్పటికీ, ఆరున్నర వరకూ ఆఫీసులోనే కూర్చుని పనిచేసే అలవాటు గల గిరి, ఆవేళ, అయిదున్నరకి అయిదు నిమిషాలు ముందుగానే ఆఫీసు వదిలి ఇంటికి వెళ్లిపోయాడు. హాలులో పడక కుర్చీలో పడుకుని సిగరెట్టు కాలుస్తూ, ఆ పాగతో చిన్న చిన్న మేఘాల్ని సృష్టిస్తూ, ఆ సృష్టిలోనే దృష్టిని నిలిపి దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. జరిగిన సంఘటనలన్నీ తిరిగి స్ఫురణకొచ్చాయి.

... ...

అప్పటికే ఏడాది దాటింది. ఒకనాటి సాయంత్రం—

గదిలోంచి వినవడే నన్నగా మాటలు గిరిని గుమ్మం దగ్గరే ఆపుచేశాయి.

"చూశారుగా విన్న. అబ్బిగాడి దగ్గర ఆ అబ్బాయి పలికలున్నాయి సుమండీ!" సాగదీస్తూ అంది అమ్మ.

"ఊ..." పరధ్యాన్నంగా అన్నట్టు అన్నాడు నాన్న.

"అనలు అవుపోశనం నాటికే నిండాయండి రెండునెల్లూనూ. మరి ఎవరి దగ్గరైనా అంటే అల్లరి, అప్రదిష్ట అని నోరు నొక్కుకుని ఊరుకున్నాం కాని."

"ఇంత పరువుమాలిందవుతుం దనుకోలేదు గట్టిగా నిట్టూర్చి అన్నాడు నాన్న. అంతర్గతంగా అవ్యక్తమైన ఆవేదన యిమిడి వుంది నాన్న మాటల్లో.

"అయినా, అడదాని కింత అలుసివ్వడ మేమిటండీ! మా కాలంలో యిలాగే వున్నామా? అత్తింటి కోడలినని ఆదురూ బెదురూ లేకుండా పరాయి మొగాడితో అదలా నవ్వుతూ పేలుతూ వుంటే, మన వాజమ్మ తందనా పాడతాడే గాని, కళ్లు ఎర్రజేసి కుక్కినపేనులా చెయ్యెద్దూ..." ప్రవాహంలా పోతోంది అమ్మ ధోరణి.

"ఇంక కట్టి పెడుదూ, నాడు వచ్చే వేళయింది" చాలా సామాన్యంగా వున్నాయి నాన్న మాటలు.

"ఆ మెత్తదనం వల్లే యింతవరకూ ముంచుకొచ్చింది. అపురూపపు కొడుకు మనకే వున్నాడని, వాడు ఆడింది ఆట,పాడింది పాటలా సాగినిస్తే..."

"నోరు ముయ్" హుంకరించాడు నాన్న.

ఈ మాటలన్నీ విని గిరికుంచెంచుకు పోయాడు. మొహం జేవురించింది. అతని మనోవీధిలో తుఫాను గాలి వీచింది. గుమ్మం దగ్గర నుంచే వెనక్కి తిరిగాడు. ఆనాలోచితంగా బీచికి లాక్కు పోయాయి అతని కాళ్లు.

ఇసకలో పిచ్చి గీతలు గీస్తున్నాడు గిరి. జలతరంగాల నుంచి వచ్చే చల్లని గాలి ముందు జాట్టుని కొంచెంగా లేపి పాల భాగం మీద పడేస్తున్నాయి. రూప రహితమైన ఆలోచనలు ఆనంభ్యాకంగా ముసురు కుంటున్నాయి.

సత్యం వచ్చినప్పటి నుంచీ అమ్మ నాన్న, అబ్బిగాడిని, అతన్ని పరిశీలనగా చూస్తూ, ఉమని ఓర చూపులతో చుర చుర చూసింది ఇందుకేనా అనుకొన్నాడు. సత్యం నడవడిని ఎప్పుడూ సంకుచితాభిప్రాయానికి తావివ్వని గిరికి ఆ తరుణంలో అతని చేతలన్నీ సందేహాస్పదంగా గోచరించాయి. సత్యం, ఉమ ఒకటై స్వప్రయోజనాలకోసం. తన్నేదో అగాధంలోకి తోసేస్తున్నట్టుఫీలయ్యాడు. వికాల హృదయంతో తానిచ్చిన చనువే ఆమె నీచ ప్రవృత్తికి దోహదమయిందా అని అతని హృదయం తరుక్కు పోయింది. మనసారా విశ్వసించి, ప్రేమించి, ఆమెతో ఆనంద జీవితం గడపాలని తలంచిన తనకు ఉమ శుష్కప్రియాలు చెబుతూ పరోక్షంలో కుత్సితంగా ప్రవర్తిస్తోందని కుంచించుకు పోయాడు..." ఉమ ఎప్పుడూ సత్యాన్ని ఘనతగా చెప్పేది. దాని గుప్త రూపమే యిది.... ఉమ వంచకురాలు. ఆ వ్యక్తికి విలువ లేదు. నా సుఖం కోసం అమ్మా నాన్నా యిన్నాళ్లూ నా కన్నుకప్పారు. ఇకముందు ఉమతో నేను ఆనందాన్ని పొంద లేను..." పిచ్చిగా ఆవేశంతో ఏమేమో ఆలోచించాడు గిరి. సముద్ర ఘోష అతని గంభీరతని మరింత జేసింది. బరువెక్కిన హృదయంతో యిల్లు చేరేసరికి పది గంటలు దాటింది. గుమ్మంలో నించున్న ఉమ మందహాసాన్ని అందుకోకుండానే మొహం ప్రక్కకి త్రిప్పుకొని లోపలికి వెళ్లిపోయాడు.

"అన్నానికి లేవరా, అబ్బాయీ!" అంది అమ్మ.

"ఆకలి లేదు. ఈ పూట అన్నం తినను" అన్నాడు ముక్తసరిగా, విసుగ్గా తన గదిలోకి వెళ్ళి బట్టలు మార్చుకుని నుంచుంటూనే పడుకొన్నాడు. ఉమ అతన్ని సమీపించి అడిగింది, ఆత్రుతగా, బాధగా-"ఏ మల్లా వున్నారు?" మౌనంగా వూరుకొన్నాడు గిరి. ఉమ తరిచి తరిచి అడిగింది. గిరిలో ఆవేశం పెల్లుబికింది. నూటిపోటులుగా ఏమో అన్నాడు. ఉమ స్తంభించి పోయింది. తమ అనురాగ దాంపత్య నిదర్శనాలకాశంలో విహరించాయి పులు వీస్తున్నాయి. ఆమె కనించి పోయింది. అతని పాదాచింత సలపక నిద్రపోయింది. ఉమ ఎలా మారిపోయిందో రాధిని ఏమీ చెప్పలేకపోయింది. కాని కర్కశత్వం కొనసాగుతూనే వుంటుంది గిరి. నాలో నేనే నాలోనేనలా [illegible] తూతూలాడింది ఉమ మనసు. అత్మహత్యల్ని ప్రోత్సాహించింది. నాకు తల్లుల్లాగా సహించారు. [illegible] అది ఆమెకు మరీ జాపించింది. గిరి గదిలోకి వెళ్ళి అతని పాదాల దగ్గర కూర్చుంది కన్నీరు కారుస్తూ.

ఆలోచనా ప్రపంచంలో సంచరిస్తూ కన్నుమూశాడు గిరి...పైరను కూసింది. మనకి నిద్రలో గిరికి మెలకువ వచ్చింది. ప్రాతకాలం కాంతులు కిటికీలోంచి ప్రసరించి గదిని నింపుతున్నాయి. లేచి కూర్చున్నాడు గిరి. తన పాదాలమీద తలాన్చి ఉమ నిద్రపోతోంది. ఉషః కాంతిపుంజంలో ఆమె వదనం చాల ప్రశాంతంగా, అమాయకంగా గోచరిస్తోంది. కిటికీనుంచి మందంగా పీచే గాలిలో ముంగురులు సంగుసగం లేచి నుదుటి మీద పడుతున్నాయి. అతని హృదయసీమలో మధురవాయువు లేవో వీచాయి. ఉమ మొహానికి చేరువగా వంగబోయాడు. వెనకనుండి ఉచ్చులు పోసి లాగినట్టయింది. ఆమె మొహంలో నాగసాము పడగెత్తి తనపైకి బుసలు కొడుతున్నట్టు కనపడింది. "ఆమె కుంటట" నీవుమీద ఎవరో తట్టినట్టయింది. వినురుగా కాలు వెనక్కి లాక్కున్నాడు గిరి.

ఉలిక్కిపడి ఖంగారుగా లేచింది ఉమ. ముఖం ప్రక్కకి తిప్పుకొని బయటికి వెళ్ళిపోయాడు గిరి.

ఉదయం ఏడు గంటలయింది. గిరి ఇంటి ముందు ఒక జట్కా ఆగింది. గిరి జట్కాలోంచి దిగి ఇంట్లోకి వచ్చి కోపంగా అన్నాడు, ఉమతో— "ఊ...వెళ్ళి బండెక్కు: అడ్డు తెగిన ప్రవాహంలా ఆమెకన్నీళ్ళు కారుతున్నాయి. అతని పాదాలమీద పడి ప్రాధేయపడుతూ ఏడ్చింది. ఆమాటలను గిరి వినిపించుకోలేదు. "ఊ...పో..." ఒళ్ళు మరచి గావు కేక పెట్టాడు గిరి. బండెక్కుతూ దుఃఖంతో నిండిన కంఠంతో అంది ఉమ "ఎప్పటికయినా నేను నిర్దోషినని మీరు తెలుసుకోగలిగితే ధన్యురాలిని."

ఆ తరువాత ఉమ నాలుగయిదు ఉత్తరాలు రాసింది. సత్యం కూడా రెం దుత్తరాలు రాశాడు. వాటి సారాంశం ఒక్కటే "ఉమ నిర్దోషి అని." ఏ ఒక్క ఉత్తరానికీ గిరి జవాబియ్యలేదు. ఒకసారి సత్యం బజారులో కనబడి ఏదో చెప్పబోయాడు. కాని అతని కా అవకాశం యీయకుండా గిరి విసురుగా ముందుకు పోయాడు.

తిరిగి వివాహం చేసేస్తమ్మని అమ్మా నాన్న మారిపోశారు. మళ్ళీ పెళ్ళి చేసికోకూడదని ముందుగా నిశ్చయించుకున్నాడు గిరి. కాని మానవత్వంలో మృగ్యాలు ఉండే ఏదో దుర్వలత్వానికి లోబడకుండా ఉండలేకపోయాడు. ఆరు నెల్లు గడచి ఏడోనెల జోరపడగానే, అతి వైభవంగా గిరికి వివాహం జరిగి పోయింది.

అతని వివాహం అయిన తరవాత, కొన్నాళ్ళకి ఉమనుంచి గిరికి ఉత్తరం వచ్చింది. అందులో గిరి వివాహ ప్రసక్తేమీ లేదు. ఎందుకో ఆ వుత్తరానికి జవాబీయా లనిపించింది గిరికి. జవాబులో ఆఖరి వాక్యంగా రాశాడు. "నీ కేమైనా డబ్బు పంపుతూ వుంటా. కావలిస్తే వ్రాయి."

ఉమ దగ్గరనుంచి లేఖ వచ్చింది... " నాకు డబ్బు పంపి మీరు ఇబ్బంది పడవద్దు. మీ సుఖమే నాకు కావలసింది..."అది చదువుతూంటే గిరికి బాధ అనిపించింది. తిరిగి ఏమీ వ్రాయలేదు. తరవాత కొద్ది రోజుల్లోనే గిరికి ఆ వూరినించి ట్రాన్స్ఫరయింది.

ఆ నాటి తరువాత తిరిగి ఈ రోజున తను ఉమని చూశాడు. "ఉమ చాలా మారిపోయింది" అనుకొన్నాడు. అతని కనుకొలకుల్లోంచి రెండు అశ్రుకణాలు బుగ్గలమీదుగా జారాయి.

"ఏమండీ, ఏడుస్తున్నారా?" ఎదురుగా కాఫీ కప్పుతో నిలబడి అంది శారద.

నిద్రలో ఎవరో లేపినట్టయింది గిరికి. ఓరగా ఆమె మొహంలోకి క్రమంగా చేతిలో వున్న కప్పు వంక చూశాడు. తిరిగి ఆమె మొహంలోకి చూశాడు. చిన్నచిన్న మబ్బు తునకలు క్రమానుసారంగా చేరి తెల్లని మేఘంగా విర్రుడ్తాయి. ఆ మేఘంలో ఒక సజీవమూర్తి నిలబడి ఉంది. ఆమె చేతిలో కాఫీ కప్పు ఉంది. శారద— కాదు, ఉమ... ఉమే!... చిరునవ్వుతో తొలికిసలాడే ఆమె అధరం మీదుగా మృదు మధురంగా మాటలు దొర్లివచ్చి హాయిగా తన వీనుల్ని తాకుతాయి. ఆమె చూపులు తనని అందని అందమయిన, ఆనంద నిలయములైన లోకాలికి తీసుకుపోతాయి. ఆమె మందహాసం మల్లెలు విరిసి నట్టుంటుంది. అప్పుడు తానొక మల్లె పందిర. ఆమె చేతిలో యిచ్చింది అమృతం. ఎన్నాళ్ళ తరువాత మళ్ళీ ఆ చేతితో కాఫీ...అలాగే చూస్తూ లేచాడోయాడు.

శ్వేత వారిదం క్రమక్రమంగా నల్లబడి, ఆ చేతన మూర్తిని తనలో తీసిం చేసికొని తుదకు విడిపోయింది. మేఘ శకలాలు గాలిలో దూది పింజల్లా దూర దూరంగా పోయాయి. గిరి కమురెపుల్ని గట్టిగా మూసి తెరిగి, తెరిచి ఎదురుగా చూశాడు ఉమ — కాదు, శారద! సౌందర్య రాశి కలవారిపిల్ల. ఆ రెండో ఆమె అనాంభావానికి కారుణ్యాతాలేమో! ఆమె నవ్వుతుంది. అందులో [illegible] ఉంటుంది. ఆమె [illegible] ఉమ [illegible] అంటుంది. [illegible] ఉమ [illegible] అంటుంది. ఆమె చూపులు [illegible] గిరి. [illegible] ఉమ [illegible] తూతూలాడింది ఉమ మనసు. అత్మహత్యల్ని ప్రోత్సాహించింది. నాకు తల్లుల్లాగా సహించారు. [illegible] అది ఆమెకు మరీ జాపించింది. గిరి గదిలోకి వెళ్ళి అతని పాదాల దగ్గర కూర్చుంది కన్నీరు కారుస్తూ. [illegible] ఆ ఘడియల్లోనే తను చెప్పలేని చవుల్ని రుచి చూస్తూ, మానవ దేహాన్ని మరచి దేవత్వాన్ని పొందుతాడు. ఒకప్పుడు తాను అనంతమయిన ఆనందాన్ని ఆస్వాదించాడు. ఇప్పుడు స్వార్థ యుతమైన సౌందర్యాన్ని ఆరాధిస్తున్నాడు. ఆ రోజు లెంత పోయి... ఆ ఉమ — ఆనంద దాయిని — తన దగ్గరకి వచ్చింది. ఆవేశంలో లేవ బోయాడు గిరి. "ఉమ నీచు రాలు. ఆమెను విసర్జించావ్." హృదయకుహరాల్లో మా రుమూల నన్నగా మూలిగి నట్టయింది. ఏవో శక్తులు అతని శరీరాన్ని బలంగా వెనక్కు లాగి పట్టాయి.

"ఏమిటా పిచ్చి చూపు?" తీక్షణంగా ప్రశ్నించింది శారద.

మూర్ఛలో ఉన్నవాడి మీద గుండిగడు నీళ్ళు గుమ్మరించినట్టు స్పృహచేరి "ఆ... ఏమీ... ఏమీ లేదు" అన్నాడు గిరి తడబడుతూ.

"ఇదిగో కాఫీ" అంటూ కప్పు సాసరు అతని చేతిలో పెట్టి విసురుగా వెళ్ళి పోయింది శారద.

కప్పుని నోటి కందిస్తూ అర్థం లేని చిన్న నవ్వు నవ్వాడు గిరి.

2

కాల చక్రంలో వెల పరిధి బిరబిరా వెనక్కు జరిగిపోయింది. ఆఫీసు విషయాలు మినహా గిరి ఉమతో మాట్లాడే వాడు కాడు. అప్పుడప్పుడు చూపులతో పలకరించే వాడు. ఆమె కూడా చూపులతోనే జవాబిచ్చేది కాని అతను వాటిని అందుకునే వాడు కాడు.

ఒక రోజు మధ్యాన్నం ఆఫీసులో, గిరి తల వంచి పని చేసుకుంటున్నాడు. గోడ గడియారం ఒంటి గంట కొట్టింది.

"అమ్మా! అమ్మా! మరేం, అమ్మమ్మేం? పొచ్చింది."

గిరి తలెత్తి చూశాడు. అతని హృదయంలో ఏదో చక్రం గిర్రున తిరిగి సంచలనం కలిగించింది... "అబ్బిగాడు... పోలికలు కొంచెం మారాయి. ఎంత ముద్దొస్తున్నాడు. తన రక్తకణం ... కాదు ... కాదు" అ ను కొని తిరిగి ఫైలులోకి మరల్చి వ్రాయ బోయాడు. కాని కలం ముందుకు సాగలేదు. ఫైలులో పేపర్లు దీక్షగా చూస్తూ ఉండి పోయాడు.

"ఏ, అబ్బాయ్. మీ నాన్న పేరేంటి?" గురునాథం అన్నాడు, చెవిలో పిప్పరమెంట్లు పెడతాననే మాదిరిగా.

కుర్రాడు అమాయకంగా తల్లివంక చూశాడు. ఉమ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. దైన్యంగా గిరి మొహంలోకి చూసింది. అదే సమయంలో గిరి ఉమ మొహంలోకి చూశాడు. ఆమె కళ్ళు నీళ్ళతో పూర్తిగా నిండి ఉన్నాయి. ఆమె చూపుల్లోంచి ఒక అగ్నిజ్వాల వచ్చి అతని హృదయంలో భగభగ మండింది. బాధగా తల వంచుకొన్నాడు. ఇదంతా గురునాథంగాని, తక్కిన గుమాస్తాలుగాని గుర్తించలేదు.

"అబ్బాయిని తీసుకు వెళ్ళు నాయనా! నేను తరవాత వస్తాను" విచారంతో వూడి పోయిన కంఠంలోంచి మాటల్ని వెల్లగిస్తూ అంది ఉమ, అబ్బి గాడితో కూడా ఉన్న తను ప్రక్కింటి పనమ్మాయి అబ్బాయిలో. ఆ పిల్ల కన్నీరు పెట్టి పోయారు.

దుఃఖాన్ని అణుచుకోలేక పోయింది ఉమ. వెంటనే ప్రక్కనున్న టార్మినల్ బాక్సులో వెళ్ళి పోయింది. ఫైలు కొంగు అడ్డు పెట్టుకొని కుర్చీలో, బుర్ర వేడ్చింది. క్రోధ పాతకాగా కారే ఆమె అశ్రువులు తెరిచి ఉన్న పిటికీలోంచి వ్రుక్కుంగా కనుమరుగయి గిరికి, అలాగే మనుష్యు ప్రపంచిండ.

పరిహాసనిరిసిషాల తరవాత ఉమ గిరి కన్నారు. వచ్చి ఒక గంట సర్మిషన్ యిమ్మని అడిగింది. గిరి ఆమ వైపు చూడలేక పోయాడు. తల వంచుకునే "సరే" అన్నాడు.

తిరిగి వచ్చిన తరవాత ఆవేళ ఉమ ఏమీ పని చేయలేదు. ఫైల్సన్నీ టేబిల్ మీద అలాగే ఉన్నాయి. పని చేయలేదని గిరి ఆమెను బాధించలేదు.

3

ఒక నాటి సాయంత్రం ఆఫీసు గేటు దాటి ముందరి కల్‌వర్టుపిట్ట గోడమీదుగు చివర వరకూ వచ్చి సైకిలు ఎక్కబోతూ, వెనకనుంచి "చూడండీ..." అని స్త్రీ కంఠం వినబడే సరికి, ఫెడల్ మీద కాలు కింద పెట్టి వెనక్కు చూశాడు గిరి. కాలి గోళ్ళు చూసుకొంటూ ఉమ గిరిని పసిపించి తడబడుతూ" ఒక్క.... మాట"... అని అతనిలోకి చూసింది. "చెప్పు. పరవాలేదు" అన్నాయి అతని చూపులు.

"నాన్నా రేపమ్మా? అని అబ్బిగాడు అని అన్నమాటూ అడుగు తున్నాడు. అదో దోరణిలా అయి పోయింది. వాడికి ఏమని చెప్పను? దయ ఉంచి ఒక్కసారి ఇంటికి రండి" ఆమె హృదయాన్ని పిండి వెలువడ్డాయి యీ మాటలు.

కొంచెంగా సమాధానం చెబుతామనుకున్నాడు గిరి. కాని అతని మనస్సు అంతకు ముందే నీరయి పోయింది. ఉమని, తాను చిత్ర వధ చేసి హింసిస్తున్నాడు. ఆమె తనలో తాను కుమిలి పోతూంది. ఈ ఒక్క సారైనా ఆమెను సంతోషపెడితే — అల్లాగే అందా మనుకున్నాడు గిరి. పెదవులు కదిలాయి. "క్షమించు ఉమా!" అన్నాడు. ఆ నన్నని ధ్వనిలో అనూహ్యమైన ఆవేదన వ్యక్తమౌతోంది. ఉమకి బల్లెంతో పొడిచినట్టయింది. ఇక అక్కడ నిలవలేక పోయాడు గిరి. ఉమని చూస్తూ సైకిలెక్కాడు. అతను పడిన మనోవ్యథను గుర్తించింది ఉమ. గట్టిగా నిట్టూర్చి కన్నీళ్ళు తుడుచుకుంది.భారంగా అడుగులు పడ్డాయి.

రోజులు దొర్లిపోతున్నాయి. శారీరకంగానూ, మానసికంగానూ రోజురోజుకీ కృశించిపోతున్నాడు గిరి. అతనికంటె హైన్యస్థితిలో ఉంది ఉమ. అతనప్పుడప్పుడు పిచ్చిగా ఆమెవంక చూస్తాడు, కాని మాట్లాడడు. తను అతనితో మాట్లాడాలనుకుంటుంది ఉమ. కాని ఏదో భయం, బాధ ఆవరించి మనస్సుని వెనక్కిపెట్టుతాయి.

4

ఒకరోజు, ఆఫీసునుంచి ఇంటికివచ్చి తలుపు తీయగానే ఎదురుగా వేలమీద పడివున్న కవరు గిరికంటె పడింది. అడ్డనుని పరీక్షగాచూస్తూ వంగి కవరు తీశాడు గిరి. తన మామగారి చేవ్రాత అది. చించి చదువుకొన్నాడు.....చిరంజీవి సౌభాగ్యవతి శారద మొన్న 9 వ తేదీ ఉదయం 5 గంటలకు ప్రసవించింది. మగశిశువు కలిగాడు. రోహిణి నక్షత్రం. మాతాశిశువులు కులాసాగా నున్నారు.....గిరి మసిమసిగా నవ్వుకున్నాడు. తాను, శారద, తమ జీవితోద్యానంలో ఒక పుష్పం వికసించింది. ఆ కృషివీ తను భాగస్వామి. కష్టపడి చదివి, పరీక్షలు రాసి, క్లాసు రాదేమోనని బాధ పడే విద్యార్థి. పేపరులో తన నెంబరు ఫస్టుక్లాసులో చూడగానే, ఎంత ఆనందిస్తాడో అంతకు పదింతలు ఆనందాన్ని పొందాడు గిరి. కాని, మరుక్షణంలోనే అతని మొహం వెలవెలబోయింది.— "శారద వెళ్ళి పదిరోజులేగా అయింది. అప్పుడే ప్రసవించిందా? ఏడోమాసంలో?...ఉమ. ఉమ కూడా ఇంతే, ఏడో నెలలోనే ప్రసవించింది." మనస్సులో ఎవరో కెలికినట్టయింది గిరికి. దీర్ఘంగా నిట్టూర్చి బాధగా వక్కగదిలోకి వెళ్ళాడు.

అర్ధరాత్రి సరిగా నిద్ర పోలేదు గిరి. అంతకంటె నిద్ర పట్టలేదంటే బాగుంటుందేమో! గతాన్ని, వర్తమానాన్ని పోలుస్తూ, ఖండిస్తూ, నమర్థిస్తూ గడిపాడు రాత్రంతా.

ఆదేతీరులో నారంరోజులు గడిచాయి. శారదని చూడాలనిపించింది గిరికి. నాలుగు రోజులు సెలవు తీసికొని అత్తవారూరు వెళ్ళాడు.

కాళ్ళు కడుక్కొని, టవల్‌తో తుడుచుకుంటూ, కుర్చీలో కూర్చుంటూండగా, అత్తగారు తలుపు వక్కనుంచి అంది— "అదృష్టవంతులం, నాయనా! అరగంటలో వచ్చింది, పురుడు. ఇచ్చిన దేవుడు మరవాలి-అమ్మ నాళ్ళు మేలుకూరు పోరికే కల్గరాదు." గిరి మనస్సు గుబుల్లుమంది.

"వద్దులండీ, పనిగా చూడబ్రయ్య పోలికే," [illegible]లంతి శారద, సిగ్గుతొలుచుందంలో.

ఒకవెంపటాడ కొట్టాడని మగాణ ప్రక్కన పడ్డుకుంటోంది, రెండో వైపునుంచి, రెండో చెంపమీద కొట్టినట్టయింది గిరికి. కాళ్ళకింద నేల కదిలింది. తన కొడుకు— మేనమామ పోలిక. అబ్బాయిడు...నన్నగా..... ఏమిటిదంతా? ఇందులో నేనేమి గిరి భావం ఏమిటి? శారద...ఉమ. శారదకి అన్నగారు దగ్గరి బంధువు. ఉమకి సత్యం దూర బంధువు. తను ఏం చేశాడు? ఏం చేస్తున్నాడు? తను పోయే మార్గం ఎటువంటిది? ఒక్కసారి ఆత్మపరిశోధన చేసికొన్నాడు గిరి. వెనక్కి చూశాడు. అంతా అగాధం. తా నా అగాధంలో కొట్టుకుపోతున్నాడు. దీనికి దరి ఎక్కడ? ఇది తనను ఎక్కడికి తీసుకుపోతుంది? ఒకప్పుడు తా నొక నిశ్చయానికి వచ్చాడు. అది రైనదేనా? కాదేమో? తన నిశ్చయం సరైనదయితే, ఉమ సత్యంతో సుఖజీవనం గడపవచ్చునే! మరి అలా ఎందుకు కాలేదు. ఆమె ఎందుకలా కృశించి పోవాలి? సత్యం ఉమని "సోదరి" అనే భావంతోనే చూశాడు. ఆ ప్రాతఃకాలంలో పైరను కూసింది. తను లేచాడు. తన కాళ్ళమీద తల పెట్టుకొని ఉమ నిద్ర పోతోంది. ఆముఖంలో ఎంత ప్